జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
సోమవారం | 20 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఐఎఫ్ఎస్

*జనవరం, జనవరి 19(ప్రజాజ్యోతి)*




జన్నారం ఇందనపల్లి రేంజ్ పరిధిలో అటవీ రక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారి కుమారి చిన్న సూచించారు. ఆదివారం ఉదయం ఆమె ఇందనపల్లి రేంజ్ పరిధిలోని మైసమ్మకుంట, భర్తన్ పేట్, గనిశెట్టి కుంట, కామన్ పల్లి వాచ్ టవర్లను పరిశీలించి అటవీ సంరక్షణ, గడ్డి భూముల నిర్వహణ, కవ్వాల్ టైగర్ రిజర్వ్ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందన పెల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి కలప స్మగ్లింగ్ జరగకుండా చూసుకుంటున్నారని, రాత్రి వేళలో కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, అలాగే బీట్ అధికారులు కూడా నిరంతరం శ్రమిస్తూ అటవీ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు..
# విస్తృత ఏర్పాట్లు చేయాలి

**అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు**

**గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ**


**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వ పథకాల అమలుకు లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాలలో ఏర్పాటు చేయనున్న గ్రామ సభలకు సంబంధిత అధికారులు విస్తృత ఏర్పాట్లు చురుకుగా చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించా రు.రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామసభల పై ఆదివారం గూగుల్ మీట్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా నివృత్తి చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా నాలు గు పథకాల పై ఆదివారం సంబంధిత అధికారుల తో గూగు ల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రా మ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదు పాయాలను కల్పించాలని కో రారు. ప్రభుత్వం అత్యంత ప్ర తిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమ స్యాత్మక ప్రాంతాలలో ముంద స్తు జాగ్రత్తలు చేపట్టాలని స్ప ష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చే యడం జరుగుతుందని,రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్దిదారుల వరకు

మిగతా 2 లో...






## జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి భవనాలు

**రూ. 12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ**

**ఎమ్మెల్యే పాయాల్ శంకర్**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజాజ్యోతి)*

ఆదిలాబాద్ జిల్లాలో అంగన్ వాడి భవనాలు లేనటువంటి ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో భవనాలు నిర్మిస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారంబేల మండలంలోని సిర్సాన్న గ్రామంలో రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ అంగన్వాడి భవన నిర్మాణం పూర్తి చేసుకుంటే పిల్లల అ సౌకర్యాన్ని దూరం చేసిన వా రమవుతామన్నారు. సాధ్య మైంది త్వరగా అంగన్వాడి భ వనాన్ని పూర్తి చేయాలని అధి కారులకు విజ్ఞప్తి చేశారు. అంగ న్వాడి భవనమే కాకుండా రై తులకు ఏవైతే రేపు వ్యవసాయదారులకు సంబంధించిన టువంటి క్షేత్రానికి వెళ్లడానికి రహదారులను, పానాధులను నిర్మాణాలు చేపట్టాలని ప్రభు త్వం ఆలోచన ఉందన్నారు. ఇప్పటికే గ్రామానికి నాలుగైదు రోడ్లను

మిగతా 2 లో...

## మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**– ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం**



*మంచిర్యాల, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయకనిధి సీఎంఆర్ఎఫ్ ఎప్పుడు 97 చెక్కులు 106 మంది లబ్దిదారులకు 32,38500/– రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మిగతా 2 లో...






## అర్హత గల ప్రతి ఒక్కరికి...
# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

*నస్పూర్ కలెక్టరేట్, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి

మిగతా 2 లో...

# ప్రజా సేవే ఆయన లక్ష్యం...
# దివ్య శ్రీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు





**నార్నూర్ జనవరి 19(ప్రజాజ్యోతి )**

ధారవత్ ప్రవీణ్ నాయక్ తన కుతూరు పేరుతో దివ్యశ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు ఎనిమిది సంవత్సరాల దివ్య శ్రీ ఫౌండేషన్ సామాజిక సేవలో గిరిజన ప్రాంతాల్లో కొనసాగిస్తోంది ఏజెన్సీ ప్రాంతాలైన జైనూర్ సిర్పూర్ (యు)లింగాపూర్ కెరామెరి నార్నూర్ గాదిగూడ రెబ్బెన వాంకడి మండలాల్లో పేదలకు దుస్తులతో పాటు తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ఇప్పటివరకు 23 నూతన త్రాగు నీటి బోర్లు వెల్స్ వేసి త్రాగు నీటిని అందించారు లక్షలాది రూపాయలు వెచ్చించారు ఇవే కాకుండా గ్రామాల్లో నిరుపేదలకు దుస్తులు పంపిణీ వైద్య సేవలు సహాయం క్రీడాకారులు కిట్లు ప్రతి గ్రామాల్లో మండలంలో జిల్లాలో వాలీబాల్ కబడ్డీ క్రికెట్ క్రీడా పోటీలు రక్తదాన శిబిరాలు ఉచిత మెగా వైద్య శిబిరాలు మందిరాలకు విరాళాలు అన్నదానాలు గ్రామానికి మట్టి రోడ్డు ఆడపిల్లల పెండ్లిలకు పెండ్లి ఖర్చులకు ఆర్థికసాయం మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిలుస్తూ నిరుపేద గిరిజన నేత్రములు మన్ననలను పొందుతుంది లింగాపూర్ మండలంలోని మెతి పటార్ గ్రామంలో బంజారా గిరిజన సంస్కృతిని సాంప్రదాయబద్ధంగా హోలీ లెంగీ కార్యక్రమము నిర్వహించి బంజారా నాయకులు మన్ననలను పొందుతుంది సిర్పూర్ (యు) మండలంలో కాకరబొడ్డి గ్రామంలో కొలం గిరిజనులకు సామాజిక వివాహాలు నిర్వహిస్తూ కొలం గిరిజనుల నాయకులు మన్ననలను పొందుతుంది ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు శ్రీ సరస్వతి శిశు మందిరము నిర్మించారు గత ఎనిమిది ఏళ్ళుగా దివ్య శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధారవత్ ప్రవీణ్ నాయక్ అన్ని మండలాలలో తన కూతురు పేరైన దివ్య శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సొంత ఖర్చులతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు సామూహిక వివాహ కార్యక్రమంలో కొలం గిరిజనులకు అన్ని సౌకర్యాలతో పాటు భోజన వసతి కల్పించి వివాహాలు ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయము అంత్యక్రియ పెద్దకర్మ కార్యక్రమాలకు చేయూత నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద కుటుంబానికి అధర్మంగా నిలిచిన మానవత్వాన్ని చాటుకుంటున్నారు పేద మధ్యతరగతి ప్రజలకు అదుకోనెందుకు దివ్య శ్రీ ఫౌండేషన్ ఎపుడు అండగా ఉంటుంది అని అన్నారు ప్రవీణ్ నాయక్ రాజకీయ ప్రస్థానం ప్రజాసేవ అంటే ఆయనకు ప్రాణం స్వతహాగా కష్టపడే తత్వం నలుగురికి సాయం చేసే అభినవ దానకర్ణుడు నలుగురి పై నిందలు వేయకుండా సాయం చేసే ధీరత్వం నిరంతరం ప్రజాసేవకు పరితపించే వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజవర్గ అభివృద్ధికై తన ప్రాంతం ప్రజల కష్టాలను కన్నీళ్లను తూడ్చుటకై ఉమ్మడి అదిలాబాద్ అసిపాబాద్ రాజకీయ కదనరంగంలో దూసుకెళ్తుతుండంతో నియోజకవర్గ ప్రజలు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం పొంది ఎంతో లక్సరీ లైఫ్ గడిపేవారు ఎందరో ఉంటారు కానీ దానికి భిన్నంగా ఎల్లపుడూ ప్రజాసేవకై పరితపించే వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ తన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసం ఎపుడూ ముందుండే వ్యక్తి ప్రవీణ్ నాయక్ తాను పడిన కష్టాలు తన ఉమ్మడి అదిలాబాద్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలు పడకూడదనే ఉద్దేశంతో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తూ ఆసిఫాబాద్ రాజకీయ కదనరంగంలో ప్రవీణ్ నాయక్ దూసుకుపోతున్నారు.

### ప్రవీణ్ నాయక్ అంటే యువతలో పెరుగుతున్న క్రేజ్

తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎందరో యువకులు ఆకర్షితులై తన వేంట నిలుస్తున్నాయి ప్రజా సేవకుడు ప్రజల మనిషి అంటున్నారు మీలాంటి నాయకులే అధికారంలో రావాలని అంటున్నారు నియోజకవర్గంలో మండలం స్థాయి ఏ ఊరికి వెళ్ళిన యువత ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు అందరికీ అప్యాయంగా పలకరించి మనస్తత్వం నిస్వార్థంగా సేవ చేసే గుణం ఉన్న వ్యక్తి ప్రతి ఒక్కరినీ ఆపదలో ఆదుకునే దయాగుణం గల వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ అధికారం లో కావాలని కోరుకుంటున్నాను.

### నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రవీణ్ నాయక్

ఎందరో నిరుపేదలకు ప్రవీణ్ నాయక్ అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఉమ్మడి అదిలాబాద్ అసిపాబాద్ నియోజకవర్గంలో ఎందరో నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చారు కాని ప్రవీణ్ నాయక్ మాత్రం ప్రజల అవసరాలను తీర్చడానికి వచ్చాడని పల్లెలో పట్నంలోని ఏ గల్లీనడిగినా చెప్తాయి ఆశావాహులు ఎంతమంది ఉన్న తాము అభివృద్ధి చెందడం కోసం పదవులు ఆశించారు ప్రవీణ్ నాయక్ మాత్రం ఎన్నడూ ఆ అవకాశాల కోసం ఎదురుచూడ లేదు ప్రజా సేవ కోసం చేయడమే తన కర్తవ్యంగా భావిస్తూ ప్రజా సేవ చేస్తున్నారు నాయకుడంటే ప్రజల్లోంచి పుడతాడు అని అనడానికి నిదర్శనం ప్రవీణ్ నాయక్ ఇప్పటివరకు ఆసిఫాబాద్ చరిత్ర లో 6 ఏ నాయకుడు అలా పుట్టలేదు పదవులు వచ్చాకే సేవ చేసారు కానీ పదవి కన్న ముందు ప్రజలను పట్టించుకున్నపాపాన పోలేదు కానీ ప్రవీణ్ నాయక్ కరోనా మొదలైనప్పుడు అంటే మూడు సంవత్సరాల క్రితం ఆ మహమ్మారి విజృంబిస్తున్న సమయంలో కూడా తన ప్రాణాలు లెక్క చేయకుండా తన ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను అందుకున్నారు ఇది కాబోయే నాయకుడి లక్షణం నాయకుడు అంటే ఇలా ఉండాలి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు కోరుకుంటూ ఇలాంటి వారినే జడ్పి చైర్మన్ జెడ్పిటిసి లో గెలిపిస్తామని అంటున్నారు

### రాజకీయ సేవలు చేయాలని ఉంది... దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్



తనకు సామాజిక సేవలతో పాటు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆలోచన ఉందని తెలిపారు రాబోయే రోజుల్లో రాజకీయాల్లోకి రావడానికి దివ్య శ్రీ ఫౌండేషన్ సభ్యులు కోరిక మేరకు నిర్ణయం తీసుకునే ఆలోచన ఉందని ఏపార్టీ అని ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు ప్రజల కొరకు మేరకు నిర్ణయం తీసుకొని పార్టీలో చేరుతానని తెలిపారు.





## మహా సభను విజయవంతం చేద్దాం



**నార్నూర్ జనవరి 19(ప్రజాజ్యోతి )**

హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. మహాసభ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ గారు జిల్లా ఈనెల 22న కేంద్రానికి రానున్నారని ఆ సభను కూడా జయప్రదం చేయాలని కోరారు. 30 సంవత్సరాలుగా కోసం ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి సుప్రీంకోర్టు తీర్పుద్వారా విజయం సాధిస్తే జీర్ణించుకోలేని స్వార్ధపరులైన మాలలు అడ్డుకుంటున్నందున వారికి తగిన బుద్ధి చెప్పేందుకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో వేల గొంతులు, లక్ష డప్పుల, ప్రదర్శన నిర్వహించబోయే ప్రదర్శనను జయప్రదం చేస్తూ మాదిగల ఆవేదన ప్రభుత్వానికి తెలియజేస్తూ స్వార్థపరులకు రాజకీయంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధమవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. మాదిగలకు సమస్త సమాజం అండగా ఉంది అన్ని వర్గాల ప్రజలు మేధావులు మద్దతు ఉన్న నేపథ్యంలో మరింత ఐక్యమత్యంతో వర్గీకరణ అమలు చేసుకునే అంతవరకు గౌరవ మందకృష్ణమాదిగ గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపుచ్చారు.. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దళిత రత్న నర్సింగ్ మోరే, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి నవీన్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మోటేరావ్ అనిల్, దిగంబర్, పండరి సూర్యావంశీ, కొత్రల మహేందర్, సిద్ధార్థ్ అన్ని గ్రామాల మాదిగ మాంగ్ సమాజం పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల అందజేత



**బోథ్, జనవరి 19 (ప్రజాజ్యోతి )**

బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామంలో ఎమ్మెల్యే క్రికెట్ కప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇచ్చోడ జట్టుకు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి బోథ్ ఎన్ ఎస్ యు ఐ జట్టులకు ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా క్రికెట్ నిర్వాహకులు వివరాల ప్రకారం క్రికెట్ పోటీలో హోరాహోరుగా సాగిన పోరులో మొదటగా టైగా ముగిసి ఇరుజట్లు సమాన విజేతలుగా నిలిచాయి అని తెలిపారు. అనంతరం ఆధ్యాంతం సాగిన ఉత్కంఠ పోరులో సూపర్ ఓవర్ లో ఇచ్చోడ జట్టు అత్యధిక పరుగులు సాధించి చివరకు ప్రథమ విజేత జట్టుగా నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే క్రీడలలో రాణిస్తూ మన ప్రాంత పేరును నిలబెట్టాలని తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీ నిర్వాహకులు క్రికెట్ విజేత ఇరుజట్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అంత్యక్రియల్లో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజా జ్యోతి )**



ఐసిఐసిఐ బ్యాంకు లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బేల మండలం రేణి గూడకు చెందిన రైతు జాదవ్ దేవరావ్ అంత్యక్రియలను ఆదివారం కుటుంబ సభ్యులు స్వగ్రామంలో నిర్వహించారు. ఈ అంత్యక్రియలో ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. దేవరావ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పార్టీ నాయకులు, బంజారా నేతలు ఉన్నారు.

# అదిలాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లో

# రైతు ఆత్మహత్య పై పోలీసుల విచారణ

**బ్యాంకు అధికారుల వేధింపుల వల్లే అని తేలితే వారిపై చర్యలు**

**ఇతర కారణాలు కూడా ఉన్నాయి**

**వివరాలను వెల్లడించిన రూరల్ సిఐ కె ఫణిందర్**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజాజ్యోతి)*

ఐసిఐసిఐ బ్యాంకు లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు మరణం పై పోలీసులు విచారణ ప్రారంభించారు. బ్యాంకు అధికారుల వేధింపుల వల్లే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు వచ్చిన ఆరోపణల పిదప పోలీసులు రంగంలోకి దిగి విచారణ ఆరంభించారు. బేల మండలం రేణు గూడ గ్రామానికి చెందిన జాదవ్ దేవరావ్ అనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఐసిఐసిఐ బ్యాంకు అదిలాబాద్ లో తన ఐదు ఎకరాల పొలాన్ని మాడిగేజ్ చేసి, కిసాన్ క్రెడిట్ మాడిగేజ్ లోన్ 3,40, 000 రుణాన్ని తీసుకున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ రుణాన్ని చెల్లించవలసి ఉంటుంది. చివరి వడ్డీ 2024 మే నెలలో చెల్లించడం జరిగింది. అక్టోబర్లో చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేదు. దీనికై బ్యాంక్ అధికారులు ప్రతిసారి ఫోన్ చేయడంతో మనస్థాపానికి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని జాదవ్ దేవరావ్ కొడుకు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మావల పోలీసులు ఐసిఐసిఐ బ్యాంకు వెళ్లి అక్కడ బ్యాంక్ మేనేజర్ ను బ్యాంక్ సిబ్బంది విచారించగా జాదవ్ దేవరావు బ్యాంకులో రుణం తీసుకున్న వాస్తవమేనని అయితే అతనికి వడ్డీ చెల్లించాలని బ్యాంకు నుండి గాని మా సిబ్బంది నుండి గాని ఎలాంటి ఒత్తిడి తెలియదని అదే విధంగా మా యొక్క బ్యాంకు డిఫాల్ట్ లిస్టులో కూడా అతని పేరు లేదని అతని ఇంటికి గాని అతనికి గాని బ్యాంకు వడ్డీ కట్టవలసిందిగా ఏలాంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా జాదవ్ దేవరావు అనే వ్యక్తి మోనోసిల్ అనే పురుగుల మందు బాటిల్ ను ముందుగానే తీసుకొని వచ్చి బ్యాంకు బయట తాగి, తర్వాత లోపలికి వచ్చి తాగినట్లు రికార్డు అయినది. విచారణలో జాదవ్ దేవరావ బ్యాంక్ కి వచ్చిన తర్వాత బ్యాంక్ అధికారులతో కానీ అక్కడ సిబ్బందితో మాట్లాడినట్టుగాని, వాగ్వాదం చేసుకున్నట్లు గాని జరగలేదు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు అతని భార్యకు కిడ్నీ సమస్య వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసింది. జాదవ్ దేవరావు కొడుకు ఆకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. అయితే ఇప్పటివరకు జరిగిన విచారణలో బ్యాంక్ అధికారుల ఒత్తిడి ఉన్నట్లు తేలలేదు, అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారనే కోణంలో పోలీసులు పూర్తి విస్తాయి విచారణ చేపడుతున్నట్లు రూరల్ సీఐ కె. ఫణిదర్ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం బ్యాంకు అధికారుల పై చేసిన ఆరోపణలు నిజమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## ఉట్నూర్ లో రైతు వ్యక్తిగత కారణాల వల్ల రైతు ఆత్మహత్య

**మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసు విచారణలో వెల్లడి**

**కొడుకు ఫిర్యాదు మేరకు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఆత్మహత్య కేసు నమోదు**

**పూర్తి పరిశోధన కొనసాగింపు**

**ఉట్నూరు సిఐ మొగిలి**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజాజ్యోతి)*



లో రైతు తన వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య కు పాల్పడ్డాడని ఉట్నూర్ సిఐ మొగిలి వివరించారు. ఆదిలాబాద్ స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన రాథోడ్ గోకుల్ ఉట్నూర్ లో గత 12 న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నిజానికి రాథోడ్ గోకుల్, సేవాదాస్ నగర్, ఉట్నూర్ ఎక్స్ రోడ్, ఉట్నూర్ కు చెందిన వ్యక్తి మద్యానికి బానిసై తరచు కుటుంబ సభ్యులతో గొడవలు పడుతూ ఉండేవాడని, మద్యం కొనుగోలుకై అప్పులు చేస్తూ ఉండేవాడని, కుటుంబ సభ్యులు ఎంతగానో మార్చడానికి ప్రయత్నించినా మారకుండా మద్యం సేవించి ఇంటికి వచ్చి తరచూ భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడని ప్రాథమిక విచారణలో తెలిసిందని వివరించారు. ఈనెల 12 న సాయంత్రం 6 గంటల సమయంలో మద్యం మత్తులో ఇంటికి వెళ్లిన రాథోడ్ గోకుల్, భార్య మందలించినందుకు మనస్థాపనతో పురుగుమందు తాగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించడం జరిగిందని, మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందజేయగా ఆదివారం ఉదయం మరణించడం జరిగిందని తెలిపారు. రాథోడ్ గోకుల్ మద్యానికి బానిసై, కుటుంబ సభ్యుల కలహాలతో, అప్పుల బాధతో, వ్యక్తిగత కారణాలవల్ల మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఉట్నూర్ సీఐ జి మొగిలి తెలిపారు. ఇతరులు బురద జల్లే ప్రయత్నంతో రైతు భరోసా రాలేదని మనస్థాపంతో ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగిందని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. కొడుకు రాథోడ్ లోకేష్ ఫిర్యాదు మేరకు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఆత్మహత్య పై క్రైమ్ నెంబర్ 13/2025 తో 194 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ తో కేసు నమోదు చేయడం జరిగిందని, తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఔదార్యం

**జంగుబాయి దారిలో ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్పందన**

**వైద్యులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే**

**స్వల్పంగా గాయపడ్డ వారికి ప్రాథమిక చికిత్స**

**స్వ గ్రామాలకు తరలింపు**

**క్షతగాత్రులకు అండగా నిలువాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆదేశం**

**క్షతగాత్రులందరికి భోజనాలు, గ్రామాలకు వెళ్లేందుకు వాహనాలు సమకూర్చిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజాజ్యోతి)*



జంగుబాయి ఉత్సవాల్లో పాల్గొనేందుకు గుడిహత్నూర్ మండలం సూర్యగూడ నుంచి ఐచర్ వాహనంలో వెళ్లిన భక్తులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో 47 మంది గాయపడ్డారు. వారిని ఉట్నూర్ ఆస్పత్రికి తరలించారు. వారి లో ఏడుగురిని ప్రాథమిక చికిత్స చేసి ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. మిగిలిన వారికి ఉట్నూర్ ఆస్పత్రి లోనే ప్రాథమిక చికిత్స చేశారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ వెంటనే స్పందించారు. డాక్టర్లను అప్రమత్తం చేశారు. ఉట్నూర్, ఆదిలాబాద్ ఆస్పత్రుల డాక్టర్లను అప్రమత్తం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులకు సహాయం అందించాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉట్నూర్ ఆస్పత్రికి వెళ్ళి క్షతగాత్రులకు సహాయ సౌకర్యాలు అందించారు. క్షతగాత్రులకు భోజనాలు పెట్టారు. వారిని స్వంత స్థలాలకు పంపించేందుకు ఎమ్మెల్యే వాహనాలను ఏర్పాటు చేశారు. సురక్షితంగా క్షతగాత్రులంతా స్వగ్రామాలకు చేరుకొన్నారు. ఆపదలో ఉన్న తమను ఎమ్మెల్యే ఆదుకోవడం మర్చిపోలేనిదని క్షతగాత్రులు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నార్నూర్ ఘాట్లో ఐచర్ వాహనం బోల్తా

**జంగుబాయి జాతర వెళ్లి వస్తుండగా ప్రమాదం**

**బాధితులను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి**







*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజాజ్యోతి)*

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని మాలేపూర్ ఘాట్ లో ఆదివారం సాయంత్రం ఐచర్ వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలై ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న బాధితులను ఆదివారం బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి పరామర్శించారు. ఆదిలా బాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు ఐచార్ లో సుమారు 50 మంది ఆదివాసీలు జంగుబాయి దేవస్థానానికి వెళ్లి మొక్కులు తీర్చి, ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని తెలుసుకుని వారికి నాణ్యమైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డాక్టర్లను కోరారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం కమిటీ ఎన్నిక



*కడెం, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

మండలంలోని లింగాపూర్ గ్రామం లో శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాదాసు రాజేందర్, ఉపాధ్యక్షులుగా లక్క వత్తుల నారాయణ, కోశాధికారిగా గుండ సతీష్, ప్రధాన కార్యదర్శిగా పాకాల రమేష్, కమిటీ సభ్యులుగా గరక రాజేష్, జోరిగల లక్ష్మణ్, ముత్తినేని రమేష్, గుండ నరేష్, బోదాసు రాజన్న, సుతారి రవి, ఆరెల్లి రాజేశ్వర్, రెంటం రాజేశ్వర్, కమ్మల స్వామి, బొంతల గోపి, సుతారి రాకేష్ తదితరులను ఎన్నుకున్నారు. 21 వార్షికోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ పదవ వార్డు ఎన్నికలు

**– మండల ఇన్చార్జి సుంచు శంకర్ వర్మ**



*నస్పూర్, జనవరి 19 (ప్రజాజ్యోతి):* ఎమ్మార్పీఎస్ నస్పూర్ మున్సిపాలిటీ లోని 10వ వార్డ్ శనివారం రాత్రి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని వేయడమైనది. ఈ యొక్క ఎమ్మార్పీఎస్ నస్పూర్ మండల ఇంచార్జ్ లు సుంచు శంకర్ వర్మ, గద్దల బాలయ్య, నక్క అంజయ్య, స్థానికులైనటువంటి ఇరికిల్ల పురుషోత్తం, కొప్పర్తి రాజం, కొయ్యల కొమురయ్య, పెరికిల్లా రాయలింగు, టీచర్ బచ్చల శ్రీనివాస్, లాయర్ వీరి సమక్షంలో నూతన కమిటీని వేయడమైనది. ఈ సందర్భంగా ఇంచార్జ్ సుంచు శంకర్ వర్మ మాట్లాడుతూ మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు వెయ్యి గొంతుకలు లక్షత ప్పుల సనహ సమావేశం నిర్వహించడమే కాకుండా నియోజకవర్గం లోని లక్షలాదిమంది తరలిరావాలని ఏదైతే ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం కొరకు అందరము కుటుంబానికి ఒక తప్పు అందరూ తరలిరావాలని ఇది దేశమే కనిగిరి ఎరుగని రీతిలో లక్షలాది మందితో ఫిబ్రవరి 7న జరగబోయే గొంతుకలు లక్ష డబ్బులు చలో హైదరాబాద్ హాలో మాదిగ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు బచ్చల రమేష్, ఉపాధ్యక్షులు కొయ్యల శేఖర్, ప్రధాన కార్యదర్శి కొయ్యల జీవన్, జిలకర వెంకటి, ఇరికిల్ల శివ, సహాయ కార్యదర్శి గుడిసెల ప్రవీణ్, కుమార్ అధికార ప్రతినిధి, లవ కుమార్ కార్యవర్గ సభ్యులు, ఈదునూరి శరత్, సకల్ మాదుగుల, అదుగుల రాజ్యం, ఇరికిల్ల పురుషోత్తం, బచ్చల శ్రీనివాస్, బచ్చల రవి, రొయ్యల రాజేష్, కొయ్యల రమేష్, కప్పరం రాయమల్లు, సాగర్ మాదుగుల, సతీష్ మాదుగుల, సాగర్ కోయ్యల, అనిల్ పెరికిల్ల, రక్షిత్ ఉప్పర్తి, నితీష్ కొప్పర్తి, కిట్టు వెలగటూరు, నితీష్ జిలకర, వంశీ, బచ్చల బానయ్య, భూమయ్య బచ్చల, కిట్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)* అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.ఈ సందర్భంగా తాండూర్ మండలం లోని బోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత పాలకుల నిర్లక్ష్యం వలన కొన్ని సంవత్సరాల పాటు నిరీక్షణ తర్వాత రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభమైతే దానిలో ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మీ సేవ ద్వారా ప్రజా పాలన ద్వారా ఈ రాష్ట్రంలో సుమారు 11 లక్షల మందికి పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రకటించిన జాబితాలో చాలామంది అర్హుల పేర్లు లేవని వారందరినీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేలతో కాలయాపన చేస్తూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని నిబంధనలు పెట్టి అర్హులకు అన్యాయం చేయవద్దని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మిగతా కులాలకు సంబంధించిన అర్హులైన పేద ప్రజల పేర్లు రేషన్ కార్డుల జాబితాలో రాకపోవడంలో అంతర్యం ఏమిటని అన్నారు.కులగనణ పేరిట ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని తిప్పికొడతామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందడం కొరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపడుతున్నారని వీటి పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. గ్రామపం చాయతీ,మున్సిపాలిటీలలో దరఖాస్తులు ఇవ్వాలని చెప్తున్నారని ఈ దరఖాస్తులను ఏమి చేస్తారని గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాని ప్రశ్నించారు.ప్రభుత్వ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు రేషన్ కార్డు జాబితాలో చేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలి

**ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**



*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)* సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా. తుమ్మల రాజారెడ్డి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ )రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ..సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు సొంత ఇల్లు లేక దిగిపోయిన తరువాత అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్– సిఐటియు గా గత రెండు సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాము, కార్మికుల యొక్క ఈ ప్రధానమైన సమస్యపై ఏడోదఫా జరిగిన సింగరేణి ఎన్నికల ముందు సొంతింటి పథకం ప్రాధాన్యతను గుర్తించిన అన్ని కార్మిక సంఘాలు ప్రధాన ఏజెండాగా కార్మికులకు వాగ్దానం చేశాయి.అంతేకాకుండా అనేక పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కూడా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసిన విషయం విధితమే. ఈ పథకాన్ని అమలు చేయడం వల్ల కార్మికునికి సొంతింటి కల నెరవేర్చడంతో పాటు పెర్క్స్ ఇన్కంటాక్స్ సమస్య కూడా కంపెనీకి ఎలాంటి భారం పడకుండా పరిష్కారం అవుతుంది. అలాగే కంపెనీకి కార్మికులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. వాటిని ఈ క్రింద తెలియజేస్తున్నాము. కావున ఈ విషయాలన్ని పరిశీలించి కార్మికునికి సొంతింటి పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్ సి ఈ యు శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షుడు గూళ్ల బాలాజీ, ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కస్తూరి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి శ్రీను, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్ కాసిపేట ఫిట్ సెక్రెటరీ సురేష్ .ఆర్ జీవన్ బ్రాంచ్ అధ్యక్షుడు రాజమౌళి ఆర్కే సీక్ ఫిట్ సెక్రటరీ శైల శ్రీనివాస్ ఆర్కే సెవెన్ ఫిట్ సెక్రటరీ శ్రీధర్ నరేష్ లక్ష్మణ్ తిరుపతి సుధాకర్ నరహరి. రాజగోపాల్. ఆర్కే సెవెన్ ఏ ఫిట్ సెక్రటరీ సదానందం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం అయిపోతున్న సందర్భంగా



*మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 19 (ప్రజాజ్యోతి):* మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట్ చైర్మన్ల, వైస్ చైర్మన్ల కౌన్సిలర్ల, కో ఆప్షన్ మెంబెర్స్ , పదవికాలం అయిపోతున్న సందర్భంగా ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వారందరినీ శాలువాలతో సన్మానించి, చిరు కానుక ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ..మీ పదవికాలం అయిపోయిందని ప్రజలకు దూరంగా ఉండకుండా, రానున్న రోజుల్లో కూడా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ, కార్పొరేషన్ లో కూడా కార్పొరేటర్లు గా ఎదగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా గోడిసెల మనోహర్ (మణి) నియామకం



*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)* బెల్లంపల్లి టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా గోడిసెల మనోహర్ (మణి) ని నియమించి, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత రాజకీయంలో ముందుకు రావాలని, ఇంకా ముందు ముందు మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. వారితో పాటు బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,టౌన్ యూత్ అధ్యక్షులు సబ్బని అరుణ్ ,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలిభాయ్ , టౌన్ యూత్ నాయకులు లడ్డు,శ్రీధర్,నవీన్,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది



*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)* మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని గుప్తా దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డకూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 309వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కెశబోయిన రఘు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 19 (ప్రజాజ్యోతి):* రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల మున్సిపాలిటీని కార్పోరేషన్ గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటీపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాఘజ్ నగర్ మినీ మేడారం జాతర పనులు ప్రారంభం



*కాగజ్ నగర్ రూరల్: (ప్రజా జ్యోతి)*

మిని మేడారం జాతర తేదీలు ఖరారు ఫిబ్రవరిలో 12,13,14,15 వరుకు జరిగే జాతర ఉత్సవాలు ఏర్పాట్లకుకొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో ఉన్నమినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ద్రుష్టిలో పెట్టుకొని ఈ రోజు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం లో అద్యక్షుడు తుమ్మ రమేష్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మరియుకార్యదర్శి పోలోజు శ్రీనివాస్ మంద రాజయ్య ఆవదూత శ్రీనివాస్. పిరిసింగుల శ్రీనివాస్, ,దోంత మల్ల వెంకటేష్ కోట శంకర్, కమిటీ సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు





*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)*

మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బెల్లంపల్లి లో గల శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సారే పోయడం జరిగినది వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో మన అమ్మకు మన సారే కార్యక్రమం నిర్వహించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు,తాండూర్ వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు వాసవియన్ మైలారపు మధుసూదన్ కార్యదర్శి వాసవియాన్ మణికృష్ణ కోశాధికారి వాసవియన్ రాచకొండ మహేష్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కేషెట్టి సంతోష్ కుమార్ హాజరైనారు ఈ కార్యక్రమములో బెల్లంపల్లి వాసవి ఆలయం అధ్యక్షులు రాచర్ల సుధాకర్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మేడి పున్నం చంద్రు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బాల విజయ లక్ష్మి క్లబ్ మాజీ అధ్యక్షులు వాసవియన్ కాసం భాస్కర్ సభ్యులు గందే నవీన్ కుమార్ మేడి ఇందిరా కేశెట్టి సువర్ణ మైలారపు అక్షయ పుల్లూరి సుమతి చిలువేరి లత కాసం సునీత విజయలక్ష్మి జయశ్రీ హేమలత మహిళ మణులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సమత సైనిక్ దళ్ లో భాగస్వాములు కావాలి

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్దార్థ**

**జెత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి**

*వాంకిడి, జనవరి 19 (ప్రజా జ్యోతి)*





ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని దళిత యువకులు సమతా సైనిక్ దళ్ లో భాగస్వాములై సమాజ సేవ చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏర్పాటు చేసిన సమతా సైనిక్ దళ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సమాజంలోని చెడు వేసనాల నుండి యువత దూరం కావాలంటే సమతా సైనిక్ దళ్ సైనికుడై సమాజ సేవ చేయలని ఆయన అన్నారు. త్వరలోనే ఆసిఫాబాద్ జిల్లాలో సమత సైనిక దళ్ కార్యక్రమాల తోపాటు, డాక్టర్ అంబేద్కర్ మరియు బుద్ధుడి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు ఫిబ్రవరి చివరి వారంలో జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్లో వర్గీకరణ వ్యతిరేకంగా సామాజిక ఉద్యమ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అనంతరం కాగజ్నగర్,వాంకిడి, కౌటాల, ప్రాంతాలలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాలను నిర్వహించను ఆయన పెర్గొన్నారు. ఈ ప్రాంతంలోని అంబేద్కర్ బుద్ధిజం వారసత్వాన్ని సింగరేణి ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిచయం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్రకు చెందిన సమత సైనిక్ దళ్ నాయకుడు, బిఎస్పి చంద్రపూర్ జిల్లా ఇంచార్జ్ సురేష్ మేస్త్రం మాట్లాడుతూ నేటి సమాజానికి బుద్ధుని మార్గమే అనుకరనీయమని అన్నారు. ఘన సన్మానం ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన సమతా సైనిక్ దళ్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులైన సిద్ధార్థ రామ్మూర్తి, సురేష్ మేస్రం గార్లను మండల బౌద్ధ మహాసభ ,అంబేద్కర్ సంఘం సిద్ధార్థ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా పుల బుకే ,శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,సమతా సైనిక్ దళ్ బాధ్యులు దుర్గం సందీప్, బౌద్ధ సమాజ అధ్యక్షులు కొబ్రగాడే విలాస్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం చింటూ, ఉప్రే రాజేశ్వర్ ,దుర్గం మనో జ్, జాడే సంజీవ్ ,అరుణ్, నూతన్, సురేష్, ఇంద్రజిత్, శ్రీకాంత్, వివేక్, వెంకట్ జాడే, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం

**– సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య మున్నూరు కాపు కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించాలి**

**– జిలా కేంద్రాల్లో మున్నూరు కాపు భవన్కు 2 ఎకరాల స్థలం కేటాయించాలి**

**– రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘాన్ని భలోపేతం చేస్తాం –స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐఖ్యత చాటాలి**

**– మంచిర్యాల జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ**

**– తెలంగాణా ఉత్తర తెలంగాణా స్థాయి సమావేశంలో అధ్యక్షుడు దేవయ్య**





*నస్పూర్, జనవరి 19 (ప్రజాజ్యోతి ):*

తెలంగాణా ప్రభుత్వం మునూ కాపు కార్పొరేషన్కు 5000కోట్లు ఫండ్ ఇవ్వాలని తెలంగాణా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాంలు డిమాండ్ చేశారు. ఆదివారం వేములవాడలోని మున్నూరు కాపు భవన్లో ఉత్తర తెలంగాణా స్థాయి మున్నూరు కాపు సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేలో వారు 'మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు భవన్కు 2 ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 18 శాతం మున్నూరు కాపులున్నారని చెప్పారు. 40 నియోజక వర్గాల్లో మున్నూరు కాపులు ప్రబావం చూపుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐఖ్యత ప్రదర్శించి అత్యదిక స్థానాలు సాధించు కోవాలని కోరారు. బీసీలందరిని కలుపుకొని అందరు గెలుపొందాలని పిలుపు వేస్తామన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణం జిల్లాల వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘాన్ని భలోపేతం చేస్తామన్నారు. త్వరలోనే జిల్లా కేంద్రాల్లో మునూరు కాపు ముఖ్య నాయకులతో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, రాజేశం, ఎల్ ఆజయ్య, మల్క రామస్వామి, చింతపండు మల్లేశం, కొట్టె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో ఇంటింటి సర్వే





*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి)*

బెల్లంపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో తాండూరు గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో ఇంటింటి సర్వేలో భాగంగా నిరుపేద కుటుంబాలకు నిజమైన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్ట్ అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలు ఎంతమందికి చేరుతున్నాయో ఇంకా ఎంతమందికి చేరవాల్సి ఉందో ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ శంకర్, వార్డ్ మెంబర్ రఘు, యూత్ జనరల్ సెక్రటరీ శివ కృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుర్గం మహేందర్.అంపెల్లి శ్రీను.సావుల శంకర్ ,కోరాళ్ల శంకర్, పెద్ది మల్లేష్ పేద్ధి రాజు ఎన్టీఆర్ కాలనీ యూత్ నాయకులు నగేష్ శ్రీకాంత్,మని.అజయ్,, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.